సాక్షి
ప్రకాశం
శుక్రవారం । 10 । మే । 2024



ప్రగతి ఆదర్శనీయం

గతంలో ఎన్నడూ లేని విధంగా దర్శి నగర పంచాయతీ అభివృద్ధి పథంలో పయనిస్తోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని రకాల మౌలిక వసతులనూ కల్పించారు. - 8లో..



ఒక్క అవకాశం ఇవ్వండి

ఒక్క అవకాశం ఇచ్చి కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. - 8లో..

వాతావరణం

గరిష్టం/కనిష్టం
37/28

ఎండ తీవ్రత పెరుగుతుంది. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్



సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో రాబోయే మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె మెహతా, ఖజాన్‌సింగ్, పోలీసు అబ్జర్వర్ హసీబ్‌ఉర్ రెహమాన్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, వ్యయ పరిశీలకులు డూక్ బిస్వాస్, సాతే ప్రదీప్‌రావు, రోహిత్ సింధోరాలు పాల్గొన్నారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి, సిబ్బందిని తరలించేందుకు రవాణా సౌకర్యం, కమ్యూనికేషన్ ప్రణాళిక, భద్రతా చర్యలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేయాలన్నారు. సిద్ధం చేసిన పోలింగ్ సామగ్రి కిట్లను ర్యాండమ్‌గా ఎంపిక చేసి నిబంధనల మేరకు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించకూడదన్నారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ఆ విషయాన్ని 30 నిమిషాల ముందే మైకుల ద్వారా అనౌన్స్ చేయాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కా బందోబస్తుతో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ శ్రీలత, ఏఎస్పీ నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ట్రైనీ ఐపీఎస్‌లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డీ సురేష్ కుమార్

ఒంగోలు సెంట్రల్: గర్భిణుల నమోదు తర్వాత ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రసవం పూర్తయ్యే వరకు వారి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డీ సురేష్ కుమార్ అన్నారు. జిల్లా వైద్యాధికారి ఛాంబర్‌లో గురువారం వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దొనకొండ, కురిచేడు మండలాల్లో జనవరి, మే నెలల్లో జరిగిన మాతృ మరణాలపై సమీక్షిస్తూ తగిన సూచనలు చేశారు. గర్భిణుల్లో ఎవరైనా ప్రమాద సంకేతాలు ఉంటే వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని చెప్పారు. కాన్పు కష్టమైన వాటిని జిల్లా పెద్ద వైద్యశాలకు కాకుండా, ఎంసీహెచ్ వైద్యశాలకు రిఫర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, జీజీహెచ్ ప్రసూతి విభాగం డాక్టర్ చలపతి, డాక్టర్ పెంచలా ప్రసన్న, డాక్టర్ నీరజ, డాక్టర్ శారద, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ ఉషాబాల, డాక్టర్ పద్మజ, డాక్టర్ సుజనా, డాక్టర్ సునీత, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పచ్చల హారం

నగరం చుటూ పచ్చందాలు పరుచుకున్నాయి. ఎటుచూసినా నందనవనాలే. ఒక వైపు నగరానికి పర్యావరణ అవసరాలను తీరుస్తూ మరో వైపు ప్రజలకు చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. నాటి ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన చిన్న చిన్న పార్కుల నుంచి పెద్ద పార్కుల వరకూ అన్నింటినీ సుందరీకరణ చేసింది. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టిసారించడంతో ఐదేళ్లలో నగరంలో ఏకంగా 46 పార్కులు అభివృద్ధి చెందాయి.

ఆహ్లాదకరమైన నగరం

- ఒంగోలు నగరం సుందరీకరణ
- జగనన్న హరిత వనాలు, మొక్కల పెంపకంతో కనువిందు
- రోడ్డు మార్జిన్‌లు, డివైడర్లలో కూడా మొక్కల పెంపకం
- 46 పార్కుల అభివృద్ధి
- పిల్లలకు, పెద్దలకు వ్యాయామం కోసం పరికరాల ఏర్పాటు
- విద్యుత్ కాంతులతో రహదారులు మిరుమిట్లు గొలిపేలా..
- దీనికోసం దాదాపు రూ.50 కోట్లకు పైగా వ్యయం



ఒంగోలు నగరంలో పచ్చందాలు పరుచుకున్న దేవుడి చెరువు పార్కు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరంలో ఒకప్పుడు పచ్చదనానికి చోటు ఉండేది కాదు. అక్కడక్కడా విసిరేసినట్టు పార్కులతో నగర వాసులకు ఉల్లాసాన్ని కలిగించే వాతావరణం కరువైంది. నేడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు సర్కారు విశేష కృషి చేస్తోంది. నగర ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టిసారించారు. నగరంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని ఏవిధంగా పంచాలో నిరూపించారు. ప్రణాళికలో భాగంగా నగరంలోని పార్కులను అభివృద్ధి చేయటంతో పాటు నగరంలో సుందరీకరణ... విద్యుత్ కాంతులు వెదజల్లే కార్యక్రమాలను అక్షరాలా చేసి చూపెట్టారు.

నగరంలో 46 పార్కుల అభివృద్ధి

నగర వాసులకు ఆరోగ్యానందాన్ని పంచే లక్ష్యంతో 46 పార్కులను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి 58 నెలల పాటు దాదాపు రూ.50 కోట్లకు పైగా ఖర్చుచేసి పార్కుల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని అందుబాటులోకి తెచ్చింది. పార్కుల్లో మౌలిక వసతుల కల్పన, ఆరోగ్యానికి సంబంధించిన పరికరాలు కూడా ఏర్పాటు చేశారు.

ప్రధానంగా రంగారాయుడు చెరువు, సమ్మర్ స్టోరేజి ట్యాంకు–2, ముక్తినూతలపాడు, త్రోవగుంట ప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేయటంలో ఎంతో ప్రాధాన్యత చూపారు. ఆయా చెరువుల చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్‌లు, అధునాతన సదుపాయాలతో జిమ్‌లు, యోగా సెంటర్లు నిర్మించారు.

హరితవనాలు, మొక్కల పెంపకం:

నగరంలో హరితవనాలు, మొక్కల పెంపకంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు మార్జిన్లలో మొక్కల పెంపకం, ప్రత్యేకంగా డివైడర్లను ఏర్పాటు చేసి మధ్యలో మొక్కలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. భాగ్యనగర్ 2, 3 లైన్లలో, సీఆర్‌పీ క్వార్టర్స్‌లో, దేవుడు చెరువు వద్ద, అన్నవరప్పాడు 2వ లైన్‌లో, సంతపేట నాటు బాబూరావు పార్కు, నిర్మల్ నగర్‌లో, రంగారాయుడు చెరువు వద్ద గాంధీపార్కు, గద్దలగుంటలో పార్కులను అత్యాధునికంగా అభివృద్ధి చేశారు. చోటా వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లను కూడా ఏర్పాటు చేసి నగర ప్రజలకు ఆరోగ్యాన్ని పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా నగరంలో ప్రధాన వీధులతో పాటు నగర శివారు ప్రాంతాల్లో కూడా వీధి దీపాలు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశారు. సెంట్రల్ లైటింగ్‌తో పాటు డివైడర్లలో మొక్కలు నాటడంతో నగరంలో ఎటు చూసినా పచ్చదనం వెల్లివిరుస్తోంది. నగరంలోని తారురోడ్లు, సిమెంట్ రోడ్ల వెంట, నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మొక్కల పెంపకాన్ని కూడా చేపట్టారు. పీర్లమాన్యం, త్రోవగుంట, పోస్టల్ కాలనీ, గద్దలగుంట, ఇందిరమ్మ కాలనీల్లో ఏర్పాటు చేసిన అర్బన్ హెల్త్ సెంటర్లలో సుందరీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్త మామిడిపాలెం, రంగుతోటల్లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లలో కూడా సుందరీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఫిష్ మార్కెట్, ఆరామ క్షేత్రాలు, కమ్యూనిటీ హాళ్లు, బరియల్ గ్రౌండ్స్‌లలో కూడా మొక్కల పెంపకం చేపట్టారు. ఇదిలా ఉండగా, హౌసింగ్ బోర్డుకాలనీలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న మైదానాన్ని రూ.1.47 కోట్లతో పెద్ద పార్కుగా అభివృద్ధి చేస్తున్నారు.



విద్యుత్ కాంతుల వెలుగుల్లో సీఆర్‌పీయఫ్ క్వార్టర్స్ పార్క్

ప్రజల ఆరోగ్యం కూడా ప్రధానం



ఒంగోలు నగర అభివృద్ధి అంటే ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం. రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని పెంపొందించేలా ఆలోచనలు చేపట్టాం. అందుకోసం పార్కుల అభివృద్ధిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. పార్కుల చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి లోపల కనువిందుగా మొక్కలు, వివిధ రకాల గడ్డి పెంపకం, పిల్లలు ఆడుకోవటానికి పరికరాలు కూడా సమకూర్చాం. అదే విధంగా పిల్లల ఆరోగ్యంతో పాటు పెద్దలకు కూడా వ్యాయామ పరికరాలను సిద్ధం చేశాం. రంగారాయుడు చెరువు, ఎస్ఎస్ ట్యాంకు–2 వద్ద ప్రత్యేకంగా వ్యాయామ కార్యక్రమాల కోసం కూడా ఏర్పాట్లు చేశాం. జిమ్‌లను కూడా నెలకొల్పాం.

– బాలినేని శ్రీనివాస రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే

ఎస్ఎస్ ట్యాంకు-2 వద్ద రూ.2 కోట్లతో పనులు



నగర ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని పెంచేందుకు ఎస్ఎస్ ట్యాంకు- 2ను అభివృద్ధి చేశాం. దాదాపు రూ.2 కోట్లకు పైగా వెచ్చించి వాకింగ్ ట్రాక్ అభివృద్ధితో పాటు కట్టమీద టెంకాయ చెట్లు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం నీటి సరఫరా అయ్యేవిధంగా ఏర్పాటు చేశాం. మామిడిపాలెం కట్ట కింద ప్రత్యేకంగా జిమ్ కూడా ఏర్పాటు చేయటంతో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. పార్కులు కూడా ఏర్పాటు చేశాం. ఒనూడా నిధులతో ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని అనేక చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

– శింగరాజు మీనా కుమారి వెంకట్రావు, ఒనూడా చైర్మన్...

హౌసింగ్ బోర్డు పార్కుకు రూ.1.47 కోట్లు...



నగరంలోని 19వ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.1.47 కోట్లతో పార్కు అభివృద్ధి చేస్తున్నాం. హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్కు అభివృద్ధికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎప్పటి నుంచో పార్కు కోసం స్థలం ఖాళీగా ఉండేది. పందులు, కుక్కలు తిరుగుతూ దరిద్రంగా ఉండేది ఒకప్పుడు. ప్రస్తుతం పార్కు అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయి. మరో రెండు,. మూడు నెలల్లో పనులు పూర్తవుతాయి.

– ఈదర సురేష్ బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్...

రాత్రి వేళల్లో మిరుమిట్లు గొలిపే లైటింగ్



ఒంగోలు నగరం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అందులో భాగంగా మెట్రో పాలిటన్ సిటీల్లో ఏవిధంగా అయితే లైటింగ్ ఉంటుందో ఆ విధంగా లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేశాం. నగరంలో తిరుగుంటే విద్యుత్ దీపాలతో పాటు దీపాల స్తంభాలకు కూడా రంగురంగుల విద్యుత్ అలంకరణ దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్నాం. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి నగరంలోని ప్రతి అభివృద్ధిపై ప్రత్యేకంగా సూచనలు, సలహాలు ఇస్తున్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి అని ప్రతి సమీక్షలో చెబుతూ ఉంటారు. అందుకోసం నగర ప్రజలకు అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి ఒంగోలు నగర పాలక సంస్థ నుంచి ప్రయోజనం చేకూరాలన్నదే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

– గంగాడ సుజాత, నగర మేయర్



సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ వద్ద ఓపెన్ జిమ్

- ★ ప్రతి పార్కులో ప్రత్యేకంగా ఓపెన్ జిమ్
- ☛ మహిళలు, పురుషులు వ్యాయామం చేసుకునేందుకు ఆధునిక జిమ్ పరికరాలు
- ★ ఏ పరికరాన్ని ఎలా వాడాలో సూచించేలా బోర్డులు
- ☛ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వాకింగ్ ట్రాక్‌లు
- ★ పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన జారుడు బల్లలు, ఊయలలు, ఆటలాడుకునే మరెన్నో పరికరాలు
- ☛ ఆహ్లాదకర వాతావరణం కోసం పచ్చటి మొక్కలు
- ★ పార్కులోని ఖాళీ స్థలమంతా పచ్చటి గడ్డి
- ☛ మొక్కలు, గడ్డిని సంరక్షించేందుకు డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు
- ★ పలు పార్కుల్లో వాటర్ ఫౌంటేన్‌లు
- ☛ రాత్రి వేళ సైతం పట్టపగలును తలపించేంత కాంతిని వెదజల్లేలా భారీ లైట్లు
- ★ షటిల్ కోర్టులు
- ☛ అలసిన వారు సేద తీరేందుకు బల్లలు
- ★ కొన్ని పార్కుల్లో ఒంగోలు గిత్తలు, విభిన్న రకాల బొమ్మలు, ఆకృతులు
- ☛ యోగా, మెడిటేషన్ చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు
- ★ పార్కు మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పర్యవేక్షించేందుకు సిబ్బంది, వాచ్‌మెన్



పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్



మంగమూరు జంక్షన్ వద్ద డివైడర్ల మధ్యలో..



భాగ్యనగర్ పార్కు



దేవుడి చెరువు పార్కులో చిన్నారుల ఆటలు



ఒంగోలు సౌత్ బైపాస్ ముఖద్వారం వద్ద..

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

● వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో సుపరిపాలన అందించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం వారు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ముఖ్య నాయకులతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నవరత్నాల పథకాలను అమలు చేసి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా తమ ఇంటి ముందుకే ఆ పథకాలను చేరవేశారని, నియోజకవర్గంలో 2,07,335 ఓట్లు ఉంటే 1.82 లక్షల మందికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. మీకు మేలు జరిగితేనే తనకు ఓటు వేయండని జగనన్న అంటున్నారని, పచ్చనేతలకు అటువంటి పరిస్థితి లేదని చెప్పారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయించేవారని, కనీసం పింఛన్ మంజూరు చేయాలన్నా పచ్చకండువాలు కప్పుకోవాల్సిన పరిస్థితి ఉండేదని వారు విమర్శించారు. జగనన్న ప్రభుత్వ కాలంలో దళారుల ప్రమేయం లేకుండా పింఛన్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేశారని, వలంటీర్ల ద్వారా పింఛన్లు తమ ఇంటివద్దకే చేర్పించారన్నారు. పింఛన్ల పథకం సజావుగా సాగుతుంటే ఓర్వలేని పచ్చకూటమి వలంటీర్ల సేవలను పక్కన పెట్టించారని, రెండు నెలలుగా అవ్వాతాతలు పింఛన్లు తీసుకోవటానికి అనేక ఇబ్బందులు పడ్డారని, వారి ఉసురు తగలకపోదని అన్నారు. జనసేన, బీజేపీతో కూటమి కట్టుకున్న చంద్రబాబు ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలని, తప్పుడు మేనిఫెస్టోతో ప్రచారానికి దిగారన్నారు. బీసీలకు పెద్దపీటవేసి తన క్యాబినేట్‌లో స్థానం కల్పించారని, ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో బీసీ వర్గీయులకు దాదాపు 50 శాతం సీట్లు కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. బీసీలు మరింతగా అభివృద్ధి చెందాలంటే జగనన్నకు తామందరం తోడుగా ఉండాలని కోరారు. ఐదేళ్ల కాలంలో జగనన్న అమలు పరచిన పథకాలతోపాటు ఇంకా మెరుగైన సేవలు కావాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందని, జరగబోయే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్ పోటీ చేస్తున్నామని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముందుగా వారు స్థానిక వైష్ణవి గార్డెన్, పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అనంతరం పెద్దారవీడు మండలంలోని గోకులం గొర్రెల సంతలో యాదవ సంఘం నాయకులతో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మా ఎల్లేష్ యాదవ్, గొర్రెలమండి నాయకులు ముచ్చా ఐలయ్య, గుమ్మా అల్లూరయ్య, ముచ్చా చెంచయ్య, నక్కా వెంకటేశ్వర్లు, నరాల రామచంద్రుడు పాల్గొన్నారు.



గొర్రెల సంతలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

దామచర్ల ఆత్మ పట్టుబడింది

- యాప్ ద్వారా డబ్బులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు
- సీ–విజిల్ యాప్‌లో ఫిర్యాదు వెళ్లటంతో టీడీపీకి చెందిన నాయకుడి ఇంటిపై పోలీసుల దాడి
- టీడీపీకి చెందిన అప్పాజీ "వారాహి" నిలయం నుంచే ఒంగోలు మొత్తం డబ్బులు పంపిణీ
- నగదు పంపిణీ స్లిప్పులతో పాటు టీడీపీ ఫ్లెక్సీలు, ఇతర సామగ్రి లభ్యం
- రూ.10 లక్షలకు పైగా నగదు స్వాధీనం

ఒంగోలు సబర్బన్:

ఒంగోలు అసెంబ్లీకి పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ ప్రధాన అనుచరుడు కొండపాటూరు అప్పాజీ ఓటర్లకు డబ్బులు పంచుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు గురువారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు చెందిన సీ–విజిల్ యాప్‌లో ఫిర్యాదు వెళ్లటంతో ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు అప్పాజీ ఇంటిపై దాడి చేశారు. హౌసింగ్ బోర్డు శివారులో బ్యాంకు కాలనీ తరువాత మామిడి పాలెంలోని కృష్ణుడు గుడి సమీపంలోని అప్పాజీకి చెందిన అపార్ట్‌మెంట్‌లోని ఐదో అంతస్తులో భారీగా నగదు పట్టుబడింది. దాదాపు రూ.10 లక్షలకు పైగా నగదుతో పాటు టీడీపీకి చెందిన ఫ్లెక్సీలు, ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిన నగదు స్లిప్పులు కూడా పోలీసులకు దొరికాయి. అప్పాజీ అంటే దామచర్ల జనార్దన్‌కు గుండెకాయలాంటి వాడు. మామిడిపాలెంలోని అప్పాజీకి చెందిన ''వారాహి'' నిలయం నుంచే ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి టీడీపీ తరపున డబ్బులు పంపిణీ కార్యక్రమం యథేచ్ఛగా సాగుతూ వస్తోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఓ యాప్ ద్వారా స్లిప్పులు ఇస్తే నేరుగా వాళ్ల అకౌంట్లకే డబ్బులు జమ చేసే కార్యక్రమానికి టీడీపీ నాయకులు శ్రీకారం చుట్టారు. అప్పాజీ ఇంట్లో దాడి చేస్తేకానీ ఆ విషయం బయట పడలేదు. అయినా పోలీసులు ఆ వాస్తవాలను బయట పెట్టడంలేదు. టెక్నాలజీ ఆద్యుడు చంద్రబాబు వేయని ఎత్తులు లేవన్నది... మామిడిపాలెంలో దామచర్ల జనార్దన్ అనుచరుడి ఇంట్లో దాడులు చేస్తేకానీ బయట పడలేదు. రెండు రోజుల క్రితం నెల్లూరు బస్టాండులోని ఓ బ్యాంకు పక్కన ఉన్న బార్‌ను కూడా సీజ్ చేశారు. ఆ బార్‌లో దామచర్ల జనార్దన్ మద్యం పట్టుపడటమే అందుకు కారణం. ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు పోవటంతో భారీగా నగదు పట్టుకున్నారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ సీట్లను వైఎస్సార్‌సీపీ గెలుచుకుంటుందని సమాచారం తెలుసుకోవటంతోనే చంద్రబాబు శుక్రవారం హుటాహుటిన ఒంగోలు వస్తున్నట్లు సమాచారం. అయితే ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు అప్పాజీ ఇంట్లో దొరికిన నగదు, స్లిప్పులు, ఓటరు లిస్టులు, టీడీపీ ఫ్లెక్సీలకు సంబంధించి కేసు నమోదు చేశారు.



దామచర్ల ప్రధాన అనుచరుడు అప్పాజీ ఇంట్లో నగదు, టీడీపీ ఫ్లెక్సీలు, డబ్బులు పంపిణీ స్లిప్పులు పట్టుకున్న ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు



క్లుప్తంగా

పోలీసులు పట్టుకుంటారనే భయంతో..

- పెట్రోలు పోసుకుని తీవ్రంగా గాయపడిన యువకుడు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి



మృతి చెందిన వెంకటేష్

మద్దిపాడు: పోలీసులు పట్టుకుంటారనే భయంతో పెట్రోలు పోసుకుని తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందిన సంఘటన గార్లపేటలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ... గార్లపేట గ్రామానికి చెందిన గుమ్మళ్ల వెంకటేష్ (22) ట్రాక్టర్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. గత ఆదివారం కనిగిరి మండలం ఎనిమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన భార్యాభర్తలు ద్విచక్రవాహనంపై వస్తూ వెంకటేష్ నడుపుతున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి అదుపుతప్పి కిందపడ్డారు. ఆ సమయంలో వెంకటేష్‌కు వారితో గొడవ జరిగింది. మాటామాటా పెరిగి వెంకటేష్‌పై భార్యాభర్తలతో పాటు మరికొందరు దాడి చేశారు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న వెంకటేష్.. కొందరు యువకులతో ఎనిమిరెడ్డిపల్లె వెళ్లి తనను కొట్టిన భార్యాభర్తలపై తిరిగి దాడి చేశాడు. ఆ సమయంలో గ్రామస్తులు వెంకటేష్‌తో పాటు వెళ్లి దాడిచేసిన వారిలో ముగ్గురిని పట్టుకుని కనిగిరి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు గ్రామానికి చేరుకుని ఆ ముగ్గురినీ అదుపులోకి తీసుకుని పోలీసు వాహనంలో గార్లపేట వైపు వస్తున్నారు. ఆ గ్రామ కూడలిలో ఉన్న వెంకటేష్.. పోలీసులు తనను అదుపులోకి తీసుకునేందుకే వస్తున్నారని భయపడి పోలీసులను బెదిరించేందుకు ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. పోలీసులు అప్రమత్తమై మంటలార్పారు. అప్పటికే తీవ్ర గాయాలపాలైన వెంకటేష్‌ను వైద్యం కోసం గుంటూరు తరలించారు. గుంటూరులో చికిత్స పొందుతూ గురువారం అతను మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.



వైఎస్సార్ విలేజ్ క్లినిక్



దర్శి-2 రైతు భరోసా కేంద్రం



దర్శి మోడల్ స్కూల్

ప్రగతి ఆదర్శనీయం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో దర్శి నగర పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి ఆదర్శంగా నిలుస్తోంది. నగర పంచాయతీ నలుమూలాలా వెలిసిన వార్డు సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ క్లినిక్‌లు వెలిశాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వందల కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. సీసీ రోడ్లు, డ్రైన్లు పెద్ద సంఖ్యలో నిర్మించారు. మరికొన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయి. పట్టణంలో సెంట్రల్ లైటింగ్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు చేశారు. ఇవన్నీ పూర్తయితే దర్శి నగర పంచాయతీ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.

- అభివృద్ధి పథంలో దర్శి నగర పంచాయతీ
- రూ.121.5 కోట్లతో ఇంటింటికీ మంచి నీరందించే పనులకు శ్రీకారం
- రూ.12 కోట్లతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైయిన్లు
- రూ.4.5 కోట్లతో ఐదు సచివాలయాల నిర్మాణం
- రూ.80 లక్షలతో అర్బన్ హెల్త్ క్లినిక్
- మరో రూ.80 లక్షలతో వైఎస్సార్ అగ్రీ రీసెర్చ్ సెంటర్
- రూ.2.25 కోట్లతో 50 పడకల ఆస్పత్రి అభివృద్ధి



దర్శి నుంచి కురిచేడు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు



రూ.121.5 కోట్లతో తాగునీటికి పథకానికి శంకుస్థాపన చేస్తున్న బూచేపల్లి

దర్శి: గతంలో ఎన్నడూ లేని విధంగా దర్శి నగర పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. వందల కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. అమృత 2.0 పథకం ద్వారా మంచినీటి కుళాయిల ఏర్పాటుకు రూ.121.5 కోట్లతో ఇటీవలే టెండర్లు కూడా పూర్తయ్యాయి. పనులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. ఎన్నికలు కోడ్ పూర్తయితే పనులు ప్రారంభించి ఇంటింటికీ తాగునీరు అందించనున్నారు. ప్రస్తుతం టీడీపీ హయాంలో వేసిన అనధికారక నీటి కుళాయిలతో నీటి ఎద్దడి ఏర్పడింది. తాగునీటి ఎద్దడిని నివారించేందుకు బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఈ ప్రాజెక్టును టెండర్‌లు పూర్తి చేసి పనులు ప్రారంభించే దశకు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. ఈ పనులు పూర్తితే ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన నీరు నేరుగా పంపిణీ చేసే వీలు కలుగుతుంది.

సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంలో ముందంజ

✔ నగర పంచాయతీలో రూ.12 కోట్లతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలు పూర్తయ్యాయి.

✔ రూ.80 లక్షలతో అర్బన్ హెల్త్ క్లినిక్‌ను శివరాజ నగర్‌లో ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్‌తో అన్ని రకాల వైద్య సేవలతో పాటు రక్త పరీక్షలు చేస్తున్నారు.

✔ రూ.2.25 కోట్లతో నూతన భవనాలు, 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ ఆస్పత్రి పరిస్థితి మరింత దయనీయంగా ఉండేది. ఒక్క డాక్టర్, ఒకే నర్సు ఉండేవారు. రాత్రి పూట వైద్యసేవలు అందేవి కావు. ప్రస్తుతం 9 మంది వైద్యులు 9 రకాల విభాగాల వైద్య సేవలతో పాటు అన్నీ రకాల వైద్య సేవలతో పాటు కాన్పులు, ఆపరేషన్‌లు ఇక్కడే చేస్తున్నారు. పట్టణంలో రూ.4.5కోట్లతో ఐదు సచివాలయాలు, ఐదు రైతు భరోసా కేంద్రాలు, ఐదు హెల్త్ క్లినిక్‌లకు భవననిర్మాణాలు పూర్తి చేశారు. ఈ ఐదు సచివాలయాల్లో 55 మంది ఉద్యోగులు తమ సేవలు కొనసాగిస్తున్నారు. రూ.80లక్షలతో వైఎస్సార్ అగ్రీ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్‌లో రైతులు సాగుచేసే పంట విత్తనాల నాణ్యతను తెలుకోవచ్చు. .

సెంట్రల్ లైటింగ్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయితే..

అలాగే పట్టణంలో సెంట్రల్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు చేశారు. ప్రణాళికలు కూడా పూర్తయ్యాయి. ఎన్నికలు పూర్తయితే వెంటనే పనులు ప్రారంభించే అవకాశం ఉంది.

సంక్షేమంలో కొత్త చరిత్ర

- ఒకటో సచివాలయం పరిదిలో డీబీటీ ద్వారా రూ.25,33,29,980, నాన్ డీబీటీ ద్వారా రూ.7,82,24,267 మొత్తం రూ.33,15,54,247 లబ్ధి చేకూరింది.
- రెండో సచివాలయ పరిధిలో డీబీటీ ద్వారా రూ.27,99,22,664, నాన్ డీబీటీ ద్వారా రూ.8,84,86,012 మొత్తం రూ.36,84,08,676 లబ్ధి చేకూరింది.
- మూడో సచివాలయ పరిధిలో డీటీటీ ద్వారా రూ.24,59,15,982, నాన్ డీబీటీ ద్వారా రూ.6,52,98,773 మొత్తం రూ.31,12,14,755 లబ్ధి చేకూరింది.
- నాలుగో సచివాలయ పరిధిలో డీబీటీ ద్వారా రూ.25,43,99,097, నాన్ డీబీటీ ద్వారా రూ.10,13,85,280 మొత్తం రూ.35,57,784,377 లబ్ధి చేకూరింది.
- ఐదో సచివాలయ పరిధిలో డీబీటీ ద్వారా రూ.27,07,17,203, నాన్ డీబీటీ ద్వారా రూ.8,84,17,874 మొత్తం రూ.32,91,350,078 లబ్ధి చేకూరింది



దర్శి మోడల్ స్కూల్ ఆటస్థలం

మంచి చేయాలనే చివరి సారి పోటీ

- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- నగరంలో రోడ్‌షో అదుర్స్



రాజీవ్ నగర్ ఎన్నికల ప్రచారంలో బాలినేని



ఒంగోలు: ప్రజలకు మంచి చేయాలని, వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలనే తపనతోనే చివరి సారిగా ఎన్నికల బరిలో నిలిచానని ఒంగోలు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. మరోసారి అవకాశమిచ్చి గెలిపించాలని కోరారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం బాలినేని నిర్వహించిన రోడ్‌షోకు విశేష స్పందన లభించింది. 32వ డివిజన్‌లో ప్రజానీకం గుమ్మడికాయలతో దిష్టితీసి స్వాగతం పలికారు. గద్దలగుంట పార్కు, గద్దలగుంట ఆరామ క్షేత్రం, కరువది వారి వీధి, వీఐపీ రోడ్డు, రాజీవ్ నగర్‌లోని పలు వీధులు, 34వ డివిజన్, మంగమూరు డొంక (ప్రకాశం మార్గ్), ఉమామహేశ్వర కాలేజీ రోడ్డు మీదుగా లాయరుపేట రైతు బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ మూడు డివిజన్లలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసింది కార్పొరేటర్లు ప్రజలకు వివరించారు. అనంతరం బాలినేని మాట్లాడుతూ ఒంగోలు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన జిమ్, చక్కని పార్కు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి ఇవన్నీ కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసినవే అన్నారు. నేడు వాకింగ్‌కు వెళ్లిన ప్రతి ఒక్కరూ బాలినేని వాసు మంచి పని చేశాడని అనుకుంటుంటే తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక గద్దలగుంటలో కూడా గతం కంటే భారీగా అభివృద్ధి చేశామని, ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ముందు రోడ్డులో కూడా డివైడర్ ఏర్పాటుచేసి మంచి వాతావరణం కల్పించే దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. 34వ డివిజన్‌లో దాదాపు రూ.4 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామన్నారు. 35వ డివిజన్‌లో బ్రాహ్మణుల ఆకాంక్షే కాకుండా ఒంగోలు నియోజకవర్గ ప్రథమ ఎమ్మెల్యే టంగుటూరి ప్రకాశం పంతులు పేరు చిరకాలం ఉండేలా ప్రకాశం మార్గ్‌గా నామకరణం చేసినట్లు చెప్పారు. ఉదయం 18వ డివిజన్‌లోని వెంగముక్కలపాలెంలో నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు భారీగా తరలివచ్చి తమ అభినందనలు తెలిపారు. మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు తాడి కృష్ణలత, ఆదిపూడి గిరిజ శంకర శాండిల్య, లిడ్‌క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, డివిజన్ అధ్యక్షుడు తోటపల్లి సోమశేఖర్, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ మాదాసు వెంకయ్య, ఆగ్రోస్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, పోకల అనూరాధ ఉన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



కందులూరులో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని కందులూరులో గురువారం పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటిస్తూ వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన మేలు గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, బొట్ల రామారావు, బొట్ల సుబ్బారావు, బొట్ల మాల్యాద్రి, బొడ్డు వేణు, చిరమణి వేణు, ఎంపీటీసీ ఆరితోటి దొరబాబు, గోసు కోటేశ్వరరావు, తొట్టేపూడి సురేష్, రావులపల్లి లక్ష్మమ్మ, సుంకర సురేష్, వల్లంరెడ్డి రమణారెడ్డి, బుర్రా సుబ్బారావు పాల్గొన్నారు.

సింహం సింగిల్‌గానే వస్తుంది

- సీఎం వైఎస్ జగన్ ఒంటరిగానే ఘన విజయం సాధిస్తాడు
- మంత్రి మేరుగు నాగార్జున



ఎండ్లూరులో ప్రచారం చేస్తున్న మంత్రి మేరుగు

సంతనూతలపాడు (చీమకుర్తి): సింహం సింగిల్‌గానే వస్తుందని, ఆ విధంగానే ఎన్ని పార్టీలు, ఎన్ని జెండాలు జతకట్టినా.. ఎన్ని పొత్తులు పెట్టుకుని వచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోటీకి దిగి ఘన విజయం సాధిస్తారని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సంతనూతలపాడు మండలంలోని ఎండ్లూరు, మైనంపాడు, చలపాలెంలో గురువారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. పార్టీలు, కులాలు, మతాలు, వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ మేలు చేయాలని సీఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. ఆయనకు మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని కోరారు. పార్టీలోని వారంతా విభేదాలు వీడి ప్రతి ఇంట్లోని పథకాల లబ్ధిదారులతో ఫ్యాన్ గుర్తుకు ఓటేయించాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి టీడీపీ వారికే ప్రభుత్వ పథకాలను చంద్రబాబు అందించిన విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఐదేళ్లుగా అర్హులందరికీ సీఎం జగన్ కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందించారని తెలిపారు. భారీగా అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టి పూర్తి చేశారన్నారు. జగన్‌ను మరోసారి సీఎం చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, నందిగం సురేష్‌ను బాపట్ల ఎంపీగా గెలిపించాలని మేరుగు నాగార్జున కోరారు. నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనంపాడు వడ్డెపాలెంలో 15 కుటుంబాలు మంత్రి మేరుగు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, సొసైటీ చైర్మన్ దుంపా యలమందారెడ్డి, ఎండ్లూరు సర్పంచ్ పుల్లయ్య, అధ్యక్షుడు కుంచాల అంజయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, గొడుగు మస్తాన్, గొడుగు కాలేషా, పెరుగు కృష్ణా, మాదాల వెంకట్రావు, మాచవరం వెంకట్రావు, సర్పంచ్ దగ్గర రమణ, ఎంపీటీసీ రాజకుమారి, వెంకటేశ్వర్లు, కే ప్రసాద్, వెంకటేశ్వర్లు, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వలంటీర్లు ధర్మం వైపు నిలబడ్డారు



రాజీనామా చేసిన వలంటీర్లతో పార్టీ రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్ సుధాకర్ బాబు

- ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు
- కనిగిరిలో 170 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

కనిగిరి రూరల్: వలంటీర్లు ధర్మం వైపు నిలబడ్డారని ఒంగోలు పార్లమెంట్ డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి మున్సిపాలిటీలోని 20 వార్డులకు చెందిన సుమారు 170 మంది వలంటీర్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే గఫార్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రాలను ఆయా సచివాలయాల్లో, మున్సిపల్ కార్యాలయంలో అందచేస్తున్నట్లు ప్రకటించారు. జగనన్న గెలుపే మాలక్ష్యమని, మేమంతా జగనన్న కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం పార్టీ డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబును కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఒంగోలు పార్లమెంటరీ డిప్యూటీ రిజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు విలేకర్లతో మాట్లాడుతూ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే.. అధికారంలోకి వచ్చిన వెంటనే జూన్ 4వ తేదీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తొలి సంతకంతో వలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకొస్తారని చెప్పారు. వలంటీర్లు కరోనా వచ్చినా భయపడలేదని, కష్టం వచ్చినా భయపడలేదని..చంద్రబాబు తిట్టినా, బెదిరించినా భయపడలేదన్నారు. చిన్నపాటి గౌరవ వేతనంతో సమాజంలో నిరంతరం శ్రమిస్తూ, పనిచేస్తున్న వలంటీర్లు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలబడటం అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ తరఫున ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ నాయకత్వంలో, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు సహకారంతో మంచి కార్యక్రమం శ్రీకారం చుట్టారని అభినందించారు.

జగనన్న అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



ఇంటింటా ప్రచారం చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే సంక్షేమం-అభివృద్ధి పనులు కొనసాగుతాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని లూర్దుగిరి కాలనీలో మన ఊరు- మన శివన్న కార్యక్రమం గురువారం జరిగింది. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న పాలన బాగుంది కాబట్టే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తోందని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. టీడీపీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది కాబట్టే మూడు పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వస్తున్నారన్నారు. ప్రభుత్వ స్కూల్లో పేద పిల్లలు కూడా పెద్ద పెద్ద చదువులు చదవాలనే ఇంగ్లిష్ మీడియం పెట్టారని చెప్పారు. పేదవానికి పేదరికం ద్వారా విద్య దూరం కాకూడదని అమ్మఒడి పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. . టీడీపీలో ఎలాంటి లబ్ధి చేకూరిందో ఆలోచించి పేదల పార్టీని ఆదరించాలని బూచేపల్లి విజ్ఞప్తి చేశారు. పేదలకు అన్నీ రకాలుగా మేలు చేశారు కాబట్టే మీకు మేలు జరిగితేనే ఓటేయండని అడిగిన దమ్మున్న నాయకుడిగా దేశ చరిత్రలో ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి పేదల పార్టీ అయిన వైఎస్సార్ సీపీని ప్రజలందరూ మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.. జగనన్న అధికారంలోకి వస్తేనే సంక్షేమం-అభివృద్ధి జరుగుతుందన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలు పెట్టి ప్రభుత్వ పథకాలను సామాన్యులకు అందించకుండా ఆ పార్టీ నాయకులే అడ్డగోలుగా దోచుకున్నారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూచేపల్లి శివప్రసాదరెడ్డి విజ్ఞప్తి చేశారు. వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, సర్పంచ్ కొరివి చిన్న కోటయ్య, చిన్నప్ప, ఎబ్బిలి నరసయ్య, ఎబ్బిలి నరసింహారావు, చిన్నప్ప, శంకరరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఇతర జిల్లా ఓట్లను విజయవాడకు తరలింపు



పోస్టల్ బ్యాలెట్ ఓట్లను గ్రేడ్ చేస్తున్న అధికారులు

ఒంగోలు అర్బన్: ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, అత్యవసర సేవలు అందించే ఉద్యోగులు, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ప్రకాశంభవనంలో పొరుగు జిల్లా ఓట్లను పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి యు విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి జిల్లాల వారీగా గ్రేడింగ్ నిర్వహించారు. అనంతరం విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కార్యాయానికి పంపించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలో మన జిల్లాకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, హోమ్ ఓటింగ్ 90 శాతానికి పైగా జరిగింది. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 90.69శాతం, దర్శిలో 98.76శాతం, సంతనూతలపాడులో 97.52శాతం, ఒంగోలు 97.28, కొండపి 96.24, మార్కాపురం 90.89, గిద్దలూరు 94.64, కనిగిరి నియోజకవర్గంలో 93.80శాతం ఓటింగ్ నమోదైంది.

'టీడీపీ జమానా.. అవినీతి ఖజానా' అని కమ్యూనిస్టులు ఓ పుస్తకమే అచ్చేశారు గుర్తుంది కదా.. అధికారం చేతిలో ఉంటే టీడీపీ నేతల అవినీతి దందా ఎలా సాగుతుందో ఇక ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అడ్డగోలు హామీలతో 2014లో గద్దెనెక్కిన చంద్రబాబు.. టీడీపీ అభ్యర్థులు ఓడిన చోట 'త్రీ మెన్ కమిటీ'లకు పెత్తనం అప్పగించడం ద్వారా దుస్సంప్రదాయానికి తెరతీశారు. ఈ క్రమంలోనే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే డేవిడ్ రాజును సంతలో పశువులా కొనుగోలు చేసి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. అధికారమే అండగా తెలుగు తమ్ముళ్లు ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి చెలరేగారు. నీరు–చెట్టు పనుల పేరుతో ప్రజాధనాన్ని కొల్లగొట్టిన టీడీపీ నేతలు కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల రూపంలో రూ.కోట్లు దండుకున్నారు. టీడీపీకి మళ్లీ ఓటేస్తే ఇప్పుడొచ్చిన నేత ఇంకెంత మేస్తాడోనని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

మేతకొచ్చాడు మరో నేత!



టీడీపీ జమానాలో ప్రజా ధనాన్ని పచ్చికలా మేసిన పచ్చ నేతలు
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలకు తెగబడిన తెలుగు తమ్ముళ్లు
- నీరు–చెట్టు, భూదందాలు, కమీషన్ల రూపంలో రూ.కోట్లు గడించిన వైనం
- వైపాలెం నియోజకవర్గంలో టీడీపీ అవినీతిని గుర్తు చేసుకుంటున్న జనం

యర్రగొండపాలెం: టీడీపీ జమానాలో పచ్చ నేతల అవినీతి దందాను కళ్లారా చూసిన వైపాలెం నియోజకవర్గ ప్రజలు.. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ఇంకెంత దోచేస్తారో అని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అధికారులను కీలుబొమ్మలుగా మార్చి జన్మభూమి కమిటీలతో సాగించిన అరాచకాలను మరోమారు మననం చేసుకుంటున్నారు. పథకం ఇవ్వాలంటే లంచం, పని కేటాయించాలంటే కమీషన్, ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసి సొమ్ము చేసుకోవడం ద్వారా టీడీపీ నాయకులు రూ.కోట్లు గడించారు. నీరు–చెట్టు పనులకు అంచనాలు వేసే సమయంలోనే 25 శాతం కమీషన్ అందేలా టీడీపీ నేతలు పక్కాగా స్కెచ్ వేసినట్లు ఆరోపణలున్నాయి. 2015–17 మధ్య యర్రగొండపాలెం నియోజకవర్గంలో నీరు–చెట్టు పథకం కింద 1235 పనులకు రూ.51.51 కోట్లు ఖర్చు చేశారు. ఆ తర్వాత రెండేళ్లలో సుమారు రూ.43.5 కోట్లతో అంచనాలు రూపొందించి పనులు చేపట్టారు. దాదాపు రూ.95 కోట్లు ఖర్చు చేసినట్లు బిల్లులు పెట్టిన టీడీపీ నాయకులు.. అందులో 25 శాతం అంటే రూ.28 కోట్లు తమ జేబుల్లో వేసుకున్నారు. పనులు చేయకుండానే బిల్లులు పెట్టి సుమారు రూ.15 కోట్ల వరకు టీడీపీ నేతలు కొల్లగొట్టారు.

నీరు–చెట్టులో నిధుల గోల్‌మాల్

■ యర్రగొండపాలెం మండలంలోని బోయలపల్లి చెరువులో నేషనల్ హైవే కాంట్రాక్టర్ అధికారికంగా మట్టి తవ్వకోగా ఏర్పడిన గోతులను టీడీపీ నాయకులు నీరు చెట్టులో చేసినట్లు చూపి ఏకంగా రూ.60 లక్షల బిల్లు పొందారు. పుల్లలచెరువు మండలంలోని కాటివీరన్న చెరువులో పనులు చేపట్టకుండా మండలానికి చెందిన ఇద్దరు టీడీపీ నాయకులు రూ.10 లక్షలు కాజేశారు. ఇదే పద్ధతిలో మండలంలో 26 మంది టీడీపీ నాయకులు పనులు చేయకుండానే బిల్లులు పొందారు. పెద్దారవీడు మండలంలో దేవరాజుగట్టు చెరువులో పూడిక తీసిన మట్టిని రైతుల పొలాల్లోకి తరలించకుండా అక్కడే కట్టగా పోసి బిల్లు పొందారు. పెద్దదోర్నాల, పెద్దారవీడు, త్రిపురాంతకం మండలాల్లోని చెరువుల్లో కూలీలతో పనులు చేయించాల్సిన చోట యంత్రాలను ఉపయోగించి బిల్లుల రూపంలో ప్రభుత్వ సొమ్ము దిగమింగారు.

భూములు కాజేసిన పచ్చ గద్దలు

■ వైపాలెంలోని టోల్‌ప్లాజా పరిసరాల్లోని అగ్రహారం భూములపై కన్నేసిన టీడీపీ నాయకులు రికార్డుల్లో పూర్వీకుల పేర్లు ఎక్కించుకుని రైతులను నిలువునా ముంచారు. అప్పటి పుల్లలచెరువు టీడీపీ మండల అధ్యక్షుడు కబ్జా చేసిన భూమి విల్లు ఇప్పుడు రూ.2 కోట్లకు పైమాటే. కొందరు అక్రమార్కులు కబ్జా చేసిన భూములను సత్య ఫిష్ కంపెనీకి విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఈ భూములకు సంబంధించి వివాదాలు కొనసాగుతున్నాయి.

■ పుల్లలచెరువు మండలంలో టీడీపీ నేతలు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను ఆన్‌లైన్ చేయించుకున్నారు. బోగస్ పాస్ పుస్తకాలను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు రుణాలుగా పొందారు. పుల్లలచెరువులో సర్వే నెంబర్ 887–2 లో 0.86 సెంట్ల ప్రభుత్వ భూమిని టీడీపీ మండల నాయకుడు తన పేరుపై ఆన్‌లైన్ చేయించుకున్నాడు. మర్రివేముల సర్వే నెంబర్ 80లో 136 ఎకరాల అటవీ భూమిని 8 సబ్‌డివిజన్లు చేసి దాదాపు 30 ఎకరాలు కబ్జా చేశారు. ఐటీవరంలో సర్వే నంబర్ 991లో కొండపోరం బోకు భూమి 60 ఎకరాలను నలుగురు టీడీపీ నేతలు కబ్జా చేసి పాస్ పుస్తకాలు పొందారు. శతకోడు సర్వే నంబర్ 439లో భూమినీ కబ్జా చేశారు.

■ త్రిపురాంతకం మండలం నర్సింగాపురం పరిధిలో రైతులకు చెందిన 118 ఎకరాల భూములను అప్పటి టీడీపీ ప్రభుత్వ పెద్దల ప్రమేయంతో పాలుట్ల రమణమ్మ పేరుపై ఆన్‌లైన్ చేసి ఆ తర్వాత పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పెద్ద మీరం గ్రామానికి చెందిన మీగడ వీర సత్య పేరుపై ఆన్‌లైన్ చేశారు.

■ టీడీపీ నేతల భూదాహానికి అప్పటి పెద్దారవీడు, పెద్దదోర్నాల తహసీల్దార్లు సహా ఐదుగురు వీఆర్వోలు సస్పెండయ్యారు.



పుల్లలచెరువులో భూములను టీడీపీ నేతలు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకోవడంపై గిరిజనుల నిరసన(ఫైల్)

సంక్షేమ పురం

మార్కాపురం టౌన్: పశ్చిమ ప్రకాశం ముఖ ద్వారం.. ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం మార్కాపురం ప్రగతి పథంలో దూసుకెళ్తోంది. స్వాతంత్య్రం రాకముందే పంచాయితీ బోర్డుగా ఉన్న మార్కాపురం 1962లో మున్సిపాలిటీగా అవతరించింది. సుమారు 90 వేల మంది జనాభా కలిగిన ఈ పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు గడిచిన 59 నెలల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేసింది. ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి సమాంతరంగా చేపట్టడంతో శివారు ప్రాంతాల్లో సైతం ప్రగతి వికసిస్తోంది. ప్రధానంగా నెహ్రూ బజారు, మెయిన్ బజారు, కాలేజ్ రోడ్డు, కంభం రోడ్డు, కోర్టు సెంటరు, తర్లుపాడురోడ్లన్నీ సిమెంటు రోడ్లుగా మారాయి. వీటితోపాటు డ్రైనేజ్ సిస్టమ్ కూడా ఏర్పడింది. తాగునీటి సమస్య తీరింది. చెరువుకట్టపై యాక్సిడెంట్ల నివారణకు మొదటిసారిగా వైఎస్ జగన్ ప్రభుత్వంలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు.



మార్కాపురంలో రూ.2 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రం(ఫైల్)

ప్రగతి బాటలో మార్కాపురం మున్సిపాలిటీ
- రూ.33.12 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం
- రూ.2 కోట్లతో డాక్టర్ వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రం
- రూ.80 లక్షలతో వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం
- రూ.22.40 కోట్లతో ముమ్మరంగా మంచినీటి పథకం పనులు

అభివృద్ధి పనులు ఇలా..

■ మార్కాపురం పట్టణంలోని ఒక్కో సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున అందించింది. మొత్తం 20 వార్డు సచివాలయాల పరిధిలో రూ.4 కోట్లతో పనులు చేపట్టారు.

■ మార్కాపురం పురపాలక సంఘంలో 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.29.12 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, లైటింగ్ తదితర పనులు చేపట్టారు.

■ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో రూ.80 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించారు. సుమారు 20 వేల మంది ప్రజలు సేవలు పొందేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది.

■ పట్టణ ప్రజలకు మంచినీరు సరఫరా అవుతున్న దూపాడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కెపాసిటీ సరిపోకపోవడంతో అదనంగా రూ.22.40 కోట్లతో దూపాడు నుంచి కేశినేనిపల్లి వరకు సాగర్ పైప్‌లైన్ నిర్మాణం, పట్టణంలో 25వ వార్డు నుంచి 32వ వార్డు వరకు నూతన సాగర్ పైప్‌లైన్ నిర్మాణం పనులకు అగ్రిమెంట్ పూర్తికాగా పనులు ప్రారంభించాల్సి ఉంది. దూపాడు నుంచి ఎస్ఎస్ ట్యాంక్ వరకు అదనపు పైపులైన్ పనులు చేపట్టారు.



రూ.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం

■ మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో రూ.5.62 కోట్లతో 2 ఫేజ్‌ల్లో మౌలిక వసతులు కల్పించారు. డిజిటల్ క్లాస్ రూములు, గ్రీన్‌బోర్డులు, ఫర్నిచర్, నీటి వసతి, డైనింగ్ హాలు, టాయిలెట్లు తదితర సౌకర్యాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.

■ పట్టణంలోని క్రీడాకారులు శిక్షణ పొందేందుకు అనువుగా రూ.2 కోట్లతో డాక్టర్ వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రం నిర్మించారు. ఇండోర్ స్టేడియం కావడంతో బ్యాడ్మింటన్ పోటీలకు, యోగ, ఇతర క్రీడలకు ఉపయోగించుకుంటున్నారు.

■ పట్టణ నడిబొడ్డున కంభం బస్టాండ్ సెంటర్‌లో రూ.2 కోట్లతో షాదీఖానా నిర్మాణం పూర్తి కావస్తోంది.



భగత్ సింగ్ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు

సచివాలయం వారీగా సంక్షేమ లబ్ధి

సచివాలయం	డీబీటీ లబ్ధి (రూ.కోట్లలో)	నాన్ డీబీటీ లబ్ధి (రూ.కోట్లలో)
కోనేటి వీధి	12.39	17.47
ఏకలవ్య కాలనీ	14.36	24.46
అరవింద్‌ఘోష్ నగర్	10.46	27.26
నాయుడువీధి	6.58	11.11
జామియా మసీద్	12	28.59
ఎస్సీబీసీ కాలనీ	11.25	20.17
పూల సుబ్బయ్య కాలనీ	7.5	24.41
వడ్డిపేట	11.11	22.54
శ్రీనివాసటాకీస్	14.24	22.90
గాంధీ బజార్	7.99	20.36
శాంతి క్లినిక్ ఏరియా	5.95	13.71
రాజీవ్ నగర్ కాలనీ	14.25	29.76
బిలాల్ మసీద్	9.95	20.27
భగత్ సింగ్ కాలనీ	13.60	31.38
తోకవారి వీధి	12.45	31.35
మక్కా మసీద్	11.49	27.3
పీర్ల చావిడి	13.1	32.52
ఒంటెద్దు బండి ఏరియా	13.06	11.17
జవహర్ నగర్–1	5.91	10.44
జవహర్ నగర్–1	11.64	21.42
మొత్తం	219.35	448.65




మార్కాపురం జెడ్పీ హైస్కూల్లో అదనపు తరగతి గదులు గదులు, టాయిలెట్లు



నిర్మాణంలో సాగర్ పైప్‌లైన్




పూలసుబ్బయ్య కాలనీలో సీసీ రోడ్డు

అరణ్య సిగలో అభివృద్ధి మల్లెలు

యర్రగొండపాలెం: శ్రీశైల తూర్పు ముఖ ద్వారం.. చారిత్రక ఆలయాలకు నెలవైన యర్రగొండపాలెం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. నల్లమల అభయారణ్యంలో మిళితమై ఉన్నట్టుండే ఈ నియోజకవర్గంలో పెద్ద పులులే కాదు పేద, మధ్య తరగతి ప్రజలూ అభివృద్ధి చెందుతున్నారు. దశాబ్దాల నాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే అందుకు కారణం. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, టీ–5 కెనాల్ నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.2 వేల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం వెచ్చించడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.



వైపాలెం: మోడల్‌గా తీర్చిదిద్దిన మురారిపల్లె స్కూల్



యర్రగొండపాలెంలో ఏర్పాటు చేసిన పార్కు

అటు ఆహ్లాదం.. ఇటు క్రీడా వికాసం

■ ప్రజలకు అహ్లాదాన్ని అందించేందుకు రూ.1.25 కోట్లతో యర్రగొండపాలెంలోని రాళ్లవాగు వెంట పార్కు ఏర్పాటు చేశారు. వాకింగ్ చేసేవారికి, సెలవు దినాల్లో చిన్నారుల ఆటవిడుపునకు ఈ పార్కు వేదికగా మారింది.

■ పెద్దదోర్నాలలోని గణపతిచెక్ పోస్టు వద్ద అడ్వెంచర్ పార్క్ రూపుదిద్దుకుంటోంది. పర్యాటకులు 24 రకాల క్రీడలు ఆడుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

■ టీడీపీ జమానాలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియం, క్రీడా వికాస కేంద్రం, స్త్రీ శక్తి భవనాల నిర్మాణం మాటున నిధులు కాజేసి పనులను అర్ధంతరంగా వదిలేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటి అభివృద్ధికి జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులను కేటాయించి వినియోగంలోకి తీసుకొచ్చారు.



పెద్దారవీడు మండలంలో పంపిణీ చేసిన పంట కోత మిషన్(ఫైల్)



నడిగడ్డలో ఏర్పాటు చేసిన 133/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్

విద్యుత్ వ్యవస్థ పటిష్టం

వ్యవసాయ, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు పుల్లలచెరువు మండలంలోని వెంగన్నపాలెం వద్ద రూ.150 కోట్లతో 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని రైతులకు మెరుగైన విద్యుత్ అందించడంతోపాటు పరిశ్రమలు నెలకొల్పేవారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. త్రిపురాంతకం మండలంలోని నడిగడ్డ వద్ద రూ 1.70 కోట్లు, యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి వద్ద రూ.1.10 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

రైతన్నలకు అండగా..

నియోజకవర్గంలో రూ.18.31 కోట్లతో 84 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందిస్తున్నారు. రూ.7.50 కోట్లతో దాదాపు వివిధ రకాల పనిముట్లు, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్లు, కల్టివేటర్లు, నాగళ్లు, ట్రాక్టర్లు ప్రభుత్వం సబ్సిడీపై అందించింది. విత్తనాల నాణ్యత, భూసారం పరీక్షించుకునేందుకు యర్రగొండపాలెంలో రూ 60 లక్షలతో అగ్రిల్యాబ్ ఏర్పాటు చేశారు.



యర్రగొండపాలెంలోని వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్



పుల్లలచెరువులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

= వెలిగొండ నుంచి పుల్లలచెరువు మండల ప్రజల తాగు, సాగు నీటి అవసరాలు తీర్చేందుకు తీగలేరు–5 కాలువ నిర్మాణానికి ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేసింది. తద్వారా 12 గ్రామాల ప్రజలకు తాగు నీరు, 12 వేల ఎకరాలకు సాగు నీరు అందనున్నాయి. పల్నాడు జిల్లాలో ఉన్న వరికెపూడిసెల నుంచి నీటిని తరలించి మూడు పంచాయతీల్లోని ప్రజలకు తాగు నీరు, 10 వేల ఎకరాలకు సాగు నీటిని అందించడానికి ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతులిచ్చింది.

పాఠశాలలకు కొత్త హంగులు

మన బడి నాడు–నేడు కింద నియోజకవర్గంలో 375 పాఠశాలలను రూ.110 కోట్లతో ఆధునికీకరించారు. యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లె పాఠశాలను రూ.90 లక్షలతో మోడల్‌గా తీర్చిదిద్దడంతోపాటు 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేశారు. ఇక్కడ రూ.60 లక్షలతో అదనపు గదులు నిర్మిస్తున్నారు. ఇంగ్లిష్ మీడియంలో అధునాతన విద్యాబోధన అందిస్తుండటంతో పేద విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడుతున్నారు.



ప్రభుత్వ స్కూల్లో వాషింగ్ ఏరియా



సరికొత్త రూపంలో పుల్లలచెరువు జెడ్పీ ఉన్నత పాఠశాల

ప్రజల ముంగిటకే పాలన

గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పాలనను ప్రజల చెంతకే తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో నియోజకవర్గంలో రూ.33.60 కోట్లు వెచ్చించి 84 గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. సుమారు 534 రకాల సేవలను సచివాలయాల్లో అందిస్తుండటంతో స్వగ్రామాల్లోనే చాలా పనులు పూర్తవుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



రూ.100 కోట్ల విలువైన స్థలంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్

ఇతర అభివృద్ధి పనులు

■ నియోజకవర్గంలో జగనన్న హౌసింగ్ కాలనీలను ఊర్లుగా తీర్చిదిద్దారు. మొత్తం 3,949 లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణాలకు దాదాపు రూ.72 కోట్లు మంజూరు చేశారు. ఆయా ప్రాంతాల్లోని గృహాలు దాదాపు పూర్తి కావస్తున్నాయి.

■ యర్రగొండపాలెం, పెద్దదోర్నాలలో రూ.200 కోట్ల విలువ చేసే స్థలాలను సేకరించి ఆర్టీసీ బస్టాండ్‌కు అప్పజెప్పారు. ఆయా ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించారు.



పాలుట్ల గిరిజన పంచాయతీలోని సచివాలయం



పుల్లలచెరువులో అభివృద్ధి చేసిన బీటీ రోడ్డు



యర్రగొండపాలెంలో నిర్మించిన రైతు బజార్

యర్రగొండపాలెం నియోజకవర్గంలో సంక్షేమ లబ్ధి వివరాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	35,308	223.448
విద్యా దీవెన	17,576	47.884
వసతి దీవెన	12,808	19.714
విదేశీ విద్యా దీవెన	1,044	4.692
రైతు భరోసా	41,772	174.854
ఉచిత పంట బీమా	22,628	24.745
సున్నా వడ్డీ పంట రుణాలు	9,344	5.507
ఇన్‌పుట్ సబ్సిడీ	8,476	5.534
మత్స్యకార భరోసా	860	8.81
పెన్షన్ కానుక	37,812	352.065
వైఎస్సార్ చేయూత	13,532	59.007
వైఎస్సార్ ఆసరా	28,540	57.398
సున్నా వడ్డీ(డ్వాక్రా)	51,256	15.369
కాపు నేస్తం	948	3.984
ఈబీసీ నేస్తం	3,788	10.797
కల్యాణమస్తు/షాదీతోఫా	888	1.866
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	9,536	33.631
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	6,324	4.978
హౌసింగ్(డీబీటీ)	3,384	31.990
వైఎస్సార్ బీమా	556	8.803
వైఎస్సార్ వాహన మిత్ర	1,000	2.56
వైఎస్సార్ నేతన్న నేస్తం	2,248	1.589
జగనన్న చేదోడు	5,688	3.47
కోవిడ్ సాయం	55,988	5.815
జగనన్న తోడు(వడ్డీ)	6,564	74.912
మొత్తం	3,77,868	1183.434
నాన్ డీబీటీ పథకాలు		
ఇంటి స్థలాలు	4,676	112.018
జగనన్న విద్యా కానుక	28,360	23.457
ట్యాబ్‌ల పంపిణీ	3,400	4.495
జగనన్న తోడు(రుణాలు)	6,688	12.383
జగనన్న గోరుముద్ద	25,036	20.912
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	21,800	40.793
వైఎస్సార్ కంటి వెలుగు	896	1.813
ఇంటింటికి రేషన్	39,908	84.044
మొత్తం	1,30,764	299.918
డీబీటీ/నాన్ డీబీటీ మొత్తం	5,08,632	1,483.353

వైద్యానికి పెద్ద పీట

నియోజకవర్గంలోని గ్రామాల్లో రూ.10.15 కోట్లతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. యర్రగొండపాలెంలోని పీహెచ్‌సీని 100 పడకల వైద్యశాలగా అప్ గ్రేడ్ చేసి, రూ.23.25 కోట్లతో నూతన భవనాలు నిర్మించి సేవలు అందిస్తున్నారు. పెద్దదోర్నాల మండలంలోని ఐనముక్కల గ్రామంలో రూ.50 కోట్లతో గిరిజన మల్టీస్పెషాలిటీ వైద్యశాల భవనాల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. ఇక్కడి పీహెచ్‌సీని రూ.3.కోట్లతో అభివృద్ధి చేశారు.



యర్రగొండపాలెంలో నిర్మించిన 100 పడకల వైద్యశాల

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 505/1, Vallur Village, Ongole Sub. Division, Prakasam District - 523272 and Printed at Jagati Publications Limited, Survey No. 505/1, Vallur Village, Ongole Sub. Division, Prakasam District - 523272. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone Nos. (08592) - 278422, Fax : 08592-278266. RNI Regn No. APTEL/2008/23799.